జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 04-4-2025 పేజీలు : 11

### పోలీసు అధికారులు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

# సమన్వయంతో పనిచేయాలి

జగిత్యాల క్రైమ్,ఏప్రిల్ 3,(ప్రజాజ్యోతి)



పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా చేయడం ద్వారానే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ అన్నారు.ఈ రోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో నిందితులకు శిక్షపడుటలో పోలీసులు తీసుకోవలసిన చర్యల గురించి ఎపిపి రజని ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ లో పోలీసు అధికారులు తీసుకోవాల్సిన చర్యలు మరియు ట్రయల్ సమయంలో తీసుకోవాల్సిన చర్యలు,కలెక్షన్ ఆఫ్ ఎవిడెన్స్ వంటి అంశాలు ,వివిధ ఘటనల్లో నిందితులపై నమోదైన కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు మొదలు, కేసు విచారణలో తీసుకోవాలసిన చర్యలు,పోలీసు అధికారులు కోర్టులో ఎవిడెన్స్ జరిగే సమయంలో సాక్షులను ప్రొడ్యూస్ చేయు పద్ధతి, ప్రతి కేసులో డిజిటల్ ఎవిడెన్స్ ,నూతన చట్టాలను అమలులో పోలీసు అధికారులకు ఏర్పడే సందేహాలను గురించి ఏపిపి రజనీ పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు.

### అభివృద్ధికి నోచుకోని

# అంజన్న దేవాలయం



- తెలంగాణలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం కొండగట్టు
- ప్రభుత్వాలు మారుతున్న కానీ మారని కొండగట్టు క్షేత్రం
- అభివృద్ధి శూన్యం పట్టించుకోని అధికారులు
- దేవుడు పేరు మీద దోపిడీ చేసుకునే వారే ఎక్కువ
- అంజన్న భక్తులకు సౌకర్యాలు కల్పించాలి.
- ఘాటు రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మించాలి
- భక్తులకు నీటి వసతి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి
- ఆలయ పరిసరాలు మెరుగుపరచాలి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజన్న క్షేత్రం అభివృద్ధి నోచుకోకపోవడంతో పాటు, భక్తులకు, అసౌకర్యాలు, టెండర్లలో దోపిడీ, ఘాటు రోడ్డు సక్రమంగా లేక ప్రమాదాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఉన్నత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని భక్తులు విమర్శిస్తున్నారు జగిత్యాల జిల్లా కేంద్రం నుండి సుమారు 13 కిలోమీటర్ల దూరంలో కొలువై ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో కొండగట్టులో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి కొండగట్టు దేవస్థానం స్థలపురాణం 500 సంవత్సరాల చరిత్ర కలది.ప్రకృతి అందాల పంచభూతాల సాక్షిగా కొలువైన అంజన్న రామరాజ్యం స్థాపన ధర్మ రక్షణ కాలములో సీతమ్మను అపహరించిన సమయములో రామ రావణ యుద్ధ సంగ్రామంలో లక్ష్మణుడు మూర్ఛపోయిన సందర్భంలో హనుమంతుడు సంజీవిని తీసుకెళ్ళే క్రమములో ఒక భాగం ఇక్కడ పడింది అని చరిత్ర పుటల్లో ఉంది.

మిగతా 10లో...

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే

# కఠిన చర్యలు తప్పవు

- రౌడీషీటర్స్‌కి కౌన్సిలింగ్
- రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా
- ఏలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన తో ఉంటే రౌడీ షీట్ ఎత్తివేస్తాం
- మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తాం పిడి యాక్ట్ అమలు చేస్తాం
- పెద్దపల్లి డీసీపీ కరుణాకర్




8 లో..

### రేషన్ షాపుల్లో సన్న బియ్యం

# దేశంలోనే చారిత్రాత్మకం

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

3 లో..



# శాశ్వతుడైన భగవంతుడి ఛాయలోకి చేరడం శ్రేష్ఠం

**వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ**

**అధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న పురాణం మహేశ్వర శర్మ**

**ఆయుష్య హోమం నిర్వహిస్తున్న పురాణం మహేశ్వర శర్మ**

**అమ్మవారికి, జగద్గురువులు భారతీ తీర్థ మహాస్వామి వారికి మంగళ హారతులతో మహిళల నీరాజనం.**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి):** సేద తీర్చడం నీడ స్వభావం. దాన్ని నమ్ముకోవడం అవివేకమని, వెలుగు మీద ఆధారపడే నీడను నమ్ముకోవడం కన్నా. శాశ్వతుడైన భగవంతుడి చాయలోకి చేరడం శ్రేష్ఠమని నగునూర్ శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదా పీఠాధీశ్వరులు, జగద్గురులు శ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వామిజీ వారి 75వ పర్ష వర్ధంతి (పుట్టిన రోజు) పురస్కారించుకుని గురువారం ఆయుష్న హోమం, సౌందర్య లహరి పారాయణం, అమ్మవారికి, జగద్గురువులకు 108 మంగళ హారతులతో నీరాజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు సేద తీర్చడం నీడ స్వభావమని, దాన్ని నమ్ముకోవడం అంత అవివేకం మరొకటి ఉండదన్నారు. వెలుగు మీద ఆధారపడే నీడను నమ్ముకోవడం కన్నా శాశ్వతుడైన భగవంతుడి ఛాయలోకి చేరడం శ్రేష్ఠమన్నారరు. యవ్వనం, జీవితం, ఐశ్వర్యం, మనసు, నీడ, పాలకుల ప్రేమ ఇవి చంచలమైనవి అయినప్పటికి



శాశ్వతమైనవిగా నమ్ముతారని కాని వీటిని తాత్కాలికమైనవని గ్రహించి జాగ్రత్తగా మెలగాలన్నారు. రాశిపోసిన బియ్యంలో చెయ్యి పెట్టినవారికి పిడికెడు బియ్యమే దక్కినట్లు ఎవరికి ఎంత యోగమున్నంత మేరకే దక్కుతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యులు రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్, తొడుపునూరి వేణుగోపాల్, ప్రసాద్‌తో పాటు భక్తులు పాల్గోన్నారు.

# కొనుగోలు చేసిన భూమిని రెవిన్యూ అధికారులే రిజిస్ట్రేషన్ చేయించాలి...

**తహసీల్దార్ కార్యాలయం ముందు బాధితులు ఆవేదన**

**చిగురుమామిడి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):** తాము కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా తహసిల్దార్ నిలిపివేయడంతో తమకు భూమిని విక్రయించిన వారు నానా ఇబ్బందులు పెడుతున్నారని తమకు అధికారులు న్యాయం చేయాలని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల రేణవ్వ,తన కుటుంబ సభ్యులతో కలిసి అధికారులను వేడుకుంటున్నారు.తహసీల్దార్ కార్యాలయం ముందు బాధితులు మాట్లాడుతూ ముదిమణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల రేణవ్వ,ఉప్పులేటి దుర్గవ్వ అనే మహిళ రైతు నుండి తమ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 239లోని 10గుంటలన్నర భూమిని 2లక్షల రూపాయలను భయానగా చెల్లించి కొనుగోలు చేశామన్నారు.మొత్తం డబ్బులను దుర్గవ్వ కుమారుడు రాజమల్లయ్య అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేశామని,ఇరువురి అంగీకారంతో మార్చి 10న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు స్లాట్ బుక్ చేశామని చెప్పారు.రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయానికి ఇరువురము వెళ్లడంతో రిజిస్ట్రేషన్ చేయాల్సిన భూమిపై వివాదం ఉందని విచారణ చేయాలని ఉద్దేశపూర్వకంగానే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ నిలిపివేశారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.10నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తయ్యేదని,ఎలాంటి ఆధారాలు లేని వ్యక్తులు వచ్చి రిజిస్ట్రేషన్ నిలిపివేయమంటే ఎలా నిలిపివేస్తారని బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.రిజిస్ట్రేషన్ చేసే వారిని రమ్మంటే ఇప్పుడు రావడం లేదని తాము ఏం చేసేదని,తమకు



ప్రాణ భయం ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాము డబ్బులు కట్టి కొనుగోలు చేసి,స్లాట్ బుక్ చేసినప్పటికీ తమ రిజిస్ట్రేషన్ ఎలా నిలిపివేశారని, తమ భూమిని అధికారులే రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ ను, పోలీసులను రేణవ్వ కుమారులు జేరిపోతుల అనీల్,జేరిపోతుల రాజులు కోరుతున్నారు.ఇట్టి విషయమై తహసీల్దార్ రమేష్ ను వివరణ కోరగా వివాదాస్పదంగా ఉందని,తమకు మాట్లాడుకునే సమయం ఇవ్వాలని దగ్గరి బంధువు వేడుకోవడంతో రిజిస్ట్రేషన్ నిలిపివేసామె తప్ప ఉద్దేశపూర్వకంగా నిలిపివేయలేదని తాసిల్దార్ వివరణ ఇచ్చారు.5రోజుల తర్వాత ఎప్పుడొచ్చిన రిజిస్ట్రేషన్ చేస్తామని వారికి నచ్చ చెప్పినట్లు తహసిల్దార్ తెలిపారు.

**పది సంవత్సరాలలో లేని అభివృద్ధి...**

# ఒక్క సంవత్సరంలో చేసి చూపించాం

**సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కొడిమ్యాల,ఏప్రిల్ 03,(ప్రజాజ్యోతి):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అనేక కష్టాలను ఎదుర్కొన్నామని పది సంవత్సరాలుగా కాని అభివృద్ధి సంవత్సర కాలంలో చేసి చూపించామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.గురువారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఇద్దరు ఎమ్మెల్యేలు మారిన చొప్పదండి నియోజకవర్గం ప్రజల కష్టాలు మారలేదని పది సంవత్సరాల కాలంలో ఇద్దరు ఎమ్మెల్యేలు చేయలేని అభివృద్ధిని తాను కేవలం సంవత్సర కాలంలో చేసి చూపించానని కావాలంటే మీడియా ప్రతినిధుల సమక్షంలో చర్చకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు.గత ప్రభుత్వంలో పేద ప్రజలకు కనీసం రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రేషన్ కార్డులతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువచ్చావని,రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు స్వామి,జితేందర్ రెడ్డి,జితేంద్ర ప్రసాద్,ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో స్వరూప,డిప్యూటీ తహసిల్దార్ కిరణ్,ఆర్ఐ కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లిలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు

**10 లీటర్ల నాటుసారా స్వాధీనం**



**జమ్మికుంట, ఏప్రిల్03,( ప్రజాజ్యోతి ):** వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో కరీంనగర్ టాస్క్ ఫోర్స్ సి.ఐ కె. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా లోకిని పోచయ్య వద్ద 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని,నాటుసారా తయారీ కొరకు ఉపయోగించే 200లీటర్ల బెల్లం పానకం, తయారీ సామాగ్రి ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సి ఐ తెలిపారు..ఇట్టి దాడులలో హెడ్ కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, కమలాకర్,సంతోష్ సాయి, కాసింబి పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు రాష్ట్ర స్థాయిలో ప్రశంస పత్రం

**ఆస్తి పన్నుల వసూళ్ళ లో రాష్ట్ర స్థాయిలో ఫస్ట్**




**జమ్మికుంట, ఏప్రిల్03( ప్రజాజ్యోతి ):** ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ని మున్సిపల్ పరిపాలన కమిషనర్, డైరెక్టర్ కె శ్రీదేవి అభినందించి ప్రశంసా పత్రం అందుకున్నారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన మున్సిపల్ కమిషనర్ల సమావేశంలో ప్రశంస పత్రాన్ని అందుకున్న కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ.... పన్నుల వసూళ్ల కు సహకరించిన మున్సిపల్ సిబ్బందికి, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు..

# కాల్వ శ్రీరాంపూర్ మండల ఎంపీఓగా ఆరిఫ్ హుస్సేన్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 3:** కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ ఎంపీగా హుస్సేన్ గురువారం రోజున బాధ్యతలు చేపట్టారు ఇటీవల ఎంపీ ఓ గా పని చేసిన కిరణ్ బదిలీపై వెళ్లారు

# రేషన్ షాపుల్లో సన్న బియ్యం దేశంలోనే చారిత్రాత్మకం

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని శాస్త్రి నగర్ పూసల పాత జెండా శివాలయం వద్ద గల రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..నాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చినప్పుడు రూ.2కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చాడని, సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించాడని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికీ పేదల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతతో ప్రభుత్వం బరిస్తోందన్నాంనను. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహించేందుకు క్వింటాలకు రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా సన్న వడ్లను పండిస్తున్నారని తెలిపారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల వంటి స్కీములను అమలు చేస్తున్నామని చెప్పారు. గర్రెపల్లి గ్రామంలో రూ. 10 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. శాస్త్రి నగర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. స్థానిక ప్రజల కోరిక మేరకు వారి కాలనీకి వెళ్లేందుకు ఉన్న రహదారి అసౌకర్యాన్ని తొలగించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరి పద్మ, సింగిల్ విండో మాజీ చైర్మన్ జానీ, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, తహసీల్దార్, ఎంపీడీవో, అధికారులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్ సి ఎల్ యాజమాన్యంలాభాల వాటా పంచాలి

## ఈ నెల 8లోపు సమస్యలపై ప్రకటన చేయాలి

## ఆర్ ఎఫ్ సి ఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి




**గోదావరిఖని , ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యానికి వచ్చిన లాభాల నుంచి కాంట్రాక్ట్ కార్మికులకు వాటాను సంచాలని ఆర్ ఎఫ్ సి ఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ డిమాండ్ చేశారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్మికుల శ్రమ దోపిడీ ఫలితంగానే ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం రూ.510 కోట్ల లాభాలను ఆర్జించిందని గుర్తు చేశారు.కాంట్రాక్టు కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.కార్మికులు లక్షల టీఎంసీల రక్తాన్ని ధారపోస్తేనే ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం లాభాలను ఆర్జించిందన్నారు.కేంద్ర కార్మిక శాఖ చెప్పినప్పటికీ,కార్మిక సమస్యల పరిష్కారం పట్ల యాజమాన్యం నిర్లక్ష్యంగా నివారించడం సరైంది కాదన్నారు.కార్మికులకు ఇచ్చిన హామీలను దాటివేసే కుట్రతో ఈ నెల 10 నుండి యాజమాన్యం షట్ డౌన్ ప్రకటించే ఆలోచన చేస్తోందని ఆరోపించారు.8న జరిగే చర్చల్లో కార్మిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో 9నుంచి సమ్మె చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.నిరుద్యోగ యువత నుండి లక్షలాది రూపాయలు దండుకొని ఉద్యోగాలు పెట్టించిన సాహ అనే అధికారి ఉద్యోగులను తిరిగి విధుల నుండి తొలగించే కుట్ర చేస్తున్నాడని నరేష్ ఆక్షేపించారు.ఈ వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కొండ్ర రూపేష్,మ్యాక క్రాంతి,గుడికందుల సతీష్,ఆడెపు రమేష్,వెంగళ శ్రీను,మద్రి రాము,బత్తుల రామన్న,ప్రవీణ్,సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.


# కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన చల్మెడ



**కొనరావుపేట:ఏప్రిల్ 3.(ప్రజజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రధాత,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని గురువారం **వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు** మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కెసిఆర్ గారి ఆధ్వర్యంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నిర్వహణ నేపథ్యంలో... ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు నిర్వహించి, పలు కీలక అంశాలు చర్చించారు.

# జగిత్యాల - కరీంనగర్ ప్రధాన రహదారి ని 4 లేన్ల రహదారిగా విస్తరించాలి

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి లేఖ రాసిన జగిత్యాల పట్టణ 35 వ వార్డు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ



**జగిత్యాల,ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి):**జగిత్యాల నుండి కరీంనగర్ నేషనల్ హైవే "563" నాలుగు లైన్ల రహదారి గురించి జగిత్యాల పట్టణ మరియు కరీంనగర్ పట్టణాన్ని కలుపుతూ ఉన్న అన్ని మండలాల ప్రజలు మరియు గ్రామాల ప్రజల దశాబ్దాల కల అయిన ఈ రోడ్డును 2014 లో గుర్తించినప్పటికీ గతంలో ఉన్న ఎంపీ పట్టించు కోకపోవడంతో ప్రస్తుతం బిజెపి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిగా మీరు కరీంనగర్ ఎంపీ గా గెలవడంతో ఇక్కడి ప్రజలు అందరు కూడ మా కల నేరవేరుతుందని అనుకున్నా ప్రజల కలలు, కలలు గానే మిగిలి పోయాయి. మెన్నటికి మొన్న ప్రధాన మంత్రిగా "3వ " సారి "నరేంద్ర మోడీ" బాద్యతలు తీసుకున్న "100" రోజుల ప్రణాళికలో భాగంగా ప్రమాదకరముగా ఉన్న రోడ్లు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నరోడ్లను గుర్తించిన రోడ్లలో మన జగిత్యాల నుండి కరీంనగర్ రోడ్డును గుర్తించి "100" రోజుల లోపు పనులు మొదలు పెట్టాలని చెప్పిన ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడం చాల బాధాకరం. జగిత్యాల నుండి కరీంనగర్ రోడ్ కు ఇప్పటి వరకు పూర్తిస్థాయి భూసేకరణ కాలేదని మరియు ఇప్పటి వరకు నాలుగు సార్లు టెండర్లు పిలిచినారని వాటిని రద్దు పరుస్తు వస్తున్నారు. ఈ రోడ్డు అయ్యే ఖర్చు మొదటి అంచనా 1503 కోట్ల రూపాయలుగా తిరిగి మళ్ళీ టెండర్ అంచనా వేయగా రూ,, 2,151కోట్లకు అంచనా, జూన్, 2024 నాటికి అంచనా విలువ 2, 300 కోట్ల రూపాయలకు చేరుకుంది, సంవత్సరాలు గడిచిన కొద్ది అంచనా విలువ పెరుగుతూ వస్తుంది. కానీ, ప్రజలకు అవసరమయిన రోడ్డు పనులకు టెండర్ కాకపోవడం శోచనీయం. వేలాది వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో నిత్యం ఒక రోడ్డు ప్రమాదం జరుగుతూ కొన్ని వందల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. మీరు ఇప్పటికైనా పూర్తి స్థాయి బాద్యతగా తీసుకొని సమయాన్ని వెచ్చించి భూసేకరణ పూర్తి చేసి టెండర్లు పిలిచి పనులు ప్రారంబించే విధంగా చర్యలు చేపట్టాలని జగిత్యాల ప్రజలు మరియు జగిత్యాల నుండి కరీంనగర్ వరకు ఉన్న ప్రజలందరి పక్షాన కోరుతున్నానని తెలిపిన హనుమండ్ల జయశ్రీ.

# దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి





**జగిత్యాల,ఏప్రిల్ 3, (ప్రజా జ్యోతి):**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య 90 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ రెడ్డి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాటం లో పాల్గొని అప్పటి పెట్టుబడి దారుల వర్గాలకు భూస్వామి వర్గాలకు వ్యతిరేకంగా రైతు కూలీలతో సంఘటితంగా ఉద్యమాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లినటువంటి గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య.దొడ్డి కొమరయ్య కానీ చాకలి ఐలమ్మ కానీ సర్వాయి పాపన్న కానీ వీరంతా కూడా సంఘటితంగా ఉంటే మనం సాధించలేనిది ఏది ఉండదు అని తెలియజెప్పే విధంగా పెట్టుబడి వర్గాలకు వ్యతిరేకంగా భూస్వామ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి యోధులు దొడ్డి కొమరయ్య.అటువంటి దొడ్డి కొమరయ్యని మనం ఆదర్శంగా తీసుకోవాలి ఆనాడు హైదరాబాద్ రాష్ట్ర విమోచనతోని ఒక విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజం పడేది అని చెప్పక తప్పదు హైదరాబాద్ రాష్ట్ర విమోచనం తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కావడడం కానీ చివరికి తెలంగాణ ఏర్పాటు తోని మన ప్రాంతం అంత అభివృద్ధి లో ముందుకు పోవడం జరుగుతుంది అని భావించి తెలంగాణ రాష్ట్రం సాదించుకోవడం జరిగిందో అన్నింటికి హైదరాబాద్ రాష్ట్ర విమోచనం సాయుధ పోరాటం సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమరయ్యకి నివాళులర్పించి వారిని ఆదర్శంగా తీసుకొనే విధంగా విజయపురి వాస్తవులు గాని ప్రాంతానికి చెందినటువంటి యొక్క కురుమ సోదరులే గాని అందరూ కూడా వర్గం ఒక కులము అని కాకుండా అందరికీ ఆదర్శప్రాయుడు దొడ్డి కొమరయ్యని ఆదర్శంగా తీసుకొని మనమంతా నిమిన వర్గాలకు అండగా నిలబడే విదంగా ముందు పోవాలని అన్నారుఈ కార్యక్రమంలో చెట్టే గంగాధర్, చెట్టే భార్గవ్,మహేందర్ రెడ్డి , గంగమల్లు , కొమురయ్యా , మల్లారెడ్డి,అజయ్ జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ నాయకులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు పెన్షనర్ ఉద్యోగుల నిరసన

**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి):**
కేంద్ర ప్రభుత్వ పెన్షన్ వ్యతిరేఖ విధానాలను వ్యతిరేకంగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసిన రిటైర్డ్ పెన్షనర్ ఉద్యోగలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్ లో ఆమోదించబడ్డ పెన్షనర్ల సవరణ బిల్లుతో పెన్షనర్లకు, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రమాదకరమని, దాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని జగిత్యాల లో బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ రిటైర్డ్ ఉద్యోగులుగా డిమాండ్ చేస్తున్నామని, దేశ, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జెఏసి పిలుపు మేరకు బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్చేంజ్ ముందు నిరసన తెలుపుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా నాయకులు



చిలుముల గంగారాం,ఎలుగండుల సుధాకర్, పురుషోత్తం, సాగర్, సైఫొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## 2024 - విద్యా సంవత్సరములో వివిధ సబ్జెక్టులలో

# పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమము

**జగిత్యాల,ఏప్రిల్ 3,(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తేదీ 3- 4- 2025 రోజున జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాలలో పదోన్నతి పొందిన 705 మంది ఉపాధ్యాయులకు వేరువేరు కేంద్రాలలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి. ఇట్టి ఉపాధ్యాయులందరికీ ఎల్ఐపి పై, నాయకత్వ లక్షణాలపై మరియు పాఠశాల నిర్వహణపై జిల్లా కేంద్రంలో మూడు పాఠశాలల్లో, తాటి పెల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఒక వేదికను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఆర్పీల సహకారంతో వీరందరికీ శిక్షణ ఇవ్వడం జరుగుచున్నది .శిక్షణ కార్యక్రమానికి మొదటి రోజు డిఇఓ కె .రాము తెలుగు సబ్జెక్టు శిక్షణ కేంద్రం తాటిపల్లి ఉన్నత పాఠశాలను , డిసిఇబిలో (టీచర్స్ భవన్)పిడీల శిక్షణ కేంద్రాన్ని, జడ్పిహెచ్ఎస్ ధరూర్ క్యాంపులో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం లకు మరియు పిజిహెచ్ఎంలకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని సందర్శించారు .పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ఉద్దేశించి డిఇఓ మాట్లాడుతూ తప్పనిసరిగా ఆర్పీలు ఇచ్చిన శిక్షణ కార్యక్రమాన్ని (ఎల్ఐపి )అభ్యసనాభివృద్ధి కార్యక్రమంలో తెలుగులో కనీస సామర్ధ్యాలు తరగతుల వారిగా రాబట్టాలని, ఆశించిన ఫలితాలను విద్యార్థులు సాధించేలా ఇట్టి శిక్షణ



కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ,శిక్షణ అనంతరం ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలల్లో తప్పనిసరిగా నేర్పాలని ,ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు పిజిహెచ్ఎంలు మరియు పీడీలుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు వచ్చే విద్యా సంవత్సరం నుండి తప్పనిసరిగా స్కూల్ అడ్మినిస్ట్రేషన్ స్కూల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాలను అమలుపరుస్తూ ఎల్ఐపి కార్యక్రమాన్ని మరియు పాఠశాలను విజయవంతంగా నిర్వహించి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ మండలాల స్కూల్ అసిస్టెంట్స్ బీడీలు హాజరైనారు ఎలిఫయములు పిజిహెచ్ఎంలు హాజరైనారు ఇట్టి కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజేష్, కోర్సు డైరెక్టర్లు మరియు సంబంధిత ఆర్పీలు పాల్గొన్నారు.

# ఖనిలో గోదావరి క్రికెట్ క్లబ్ ఏర్పాటు...




**గోదావరిఖని , ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**
కార్మిక క్షేత్రమైన పారిశ్రామిక ప్రాంతంలో నూతనంగా గోదావరి క్రికెట్ క్లబ్ ఏర్పాటు చేస్తున్నట్లు క్లబ్ ప్రధాన కార్యదర్శి బేబీ శ్రీనివాస్,ముఖ్య సలహాదారు దయానంద్ గాంధీ తెలిపారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.క్లబ్ గౌరవాధ్యక్షులుగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ముఖ్య సలహాదారుగా పందిళ్ళ శ్యాంసుందర్,న్యాయ సలహాదారులుగా రవీందర్ సింగ్ నియమించినట్లు వెల్లడించారు.క్రికెట్ పట్ల ఆసక్తిగల క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి,జిల్లా,రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సాహాన్ని అందించడమే తమ లక్ష్యమన్నారు.యువతకు క్రికెట్ లో మెలకువలు నేర్పించడంతోపాటు పని భారంతో మానసిక ఒత్తిడికి గురయ్యే ఉద్యోగులకు కూడా మనో ఉల్లాసాన్ని కలిగించేలా పలు టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు.క్రికెట్ తో పాటు అన్ని క్రీడల్లో క్రీడాకారులకుప్రోత్సాహాన్నిఅందించేలాతగినకృషిచేస్తామనిచెప్పారు.విలేక రులఈసమావేశంలోకె.శ్రీనివాస్,ఆర్.సత్యనారాయ,ఏ.వంశీకృష్ణ,నితీష్,ప్రమోద్,తేజ,రంజిత్,బెంజ్,ఖాజా పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**రాయికల్ మండలం,ఏప్రిల్3 ( ప్రజా జ్యోతి న్యూస్):**
రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ “విరించి-2025”వార్షికోత్సవ వేడుకలను గురువారం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ పాఠశాలల్లో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులలోని ప్రతిభ పాటవాలు వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్న శిఖరాలను అధిరోహించాలని,సోషల్ మీడియాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు.వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు పలు సందేశాత్మకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులు,కరాటే,పౌరాణిక దేశభక్తి నృత్యాలతో పలువురిని అబ్బురపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాల్ రావు,డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల సూర్య గ్లోబల్‌లో అలరించిన సంస్కృతి, నాగరికత ప్రదర్శన

## -ప్రదర్శన ప్రారంభించిన జిల్లా విద్యాధికారి రాము





**జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 3, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్యా గ్లోబల్ స్కూల్ లో గురువారం విద్యార్థులు భారతీయ సంస్కృతి-నాగరికతల వైభవాన్ని కండ్లకు కట్టేలా పలు అంశాలను ప్రదర్శింపజేసి అందరిని విస్మయానికి, గురి చేశారు. భిన్నత్వంలో ఏకత్వంకు ప్రతీకగా నిలిచే భారతీయ సంస్కృతిక అంశాలను రాష్ట్రాల వారిగా పిల్లలు ప్రదర్శించారు.దేశ ప్రగతికి పట్టుగొమ్మలుగా నిలిచే సంస్కృతి, నాగరికత అంశాల ప్రదర్శనతో చిన్నారులు అలరించారు.పిల్లల్లో జ్ఞాన ఆర్జన ఆసక్తిని పెంచిన పాఠశాల యాజమాన్యంకు అభినందనలు అన్నారు. జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు దేశంలోని అన్ని రాష్ట్రాల వేషధారణతో ఆ రాష్ట్రాల ప్రాముఖ్యతను తెలియజేయడం అద్భుతమన్నారు.గుజరాతీ వేషధారణతో పాటు సౌరాష్ట్ర ప్రాంతానికి చెందిన గర్బా, దాండియా నృత్యాలను ప్రదర్శించారు, సోమనాథ్ ఆలయం, స్టాచ్యూ ఆఫ్ యూనిటీ, గిర్ నేషనల్ పార్క్?? వంటి ప్రఖ్యాత నిర్మాణాల నమూనాలను ప్రదర్శించారు.ధోక్లా, థెప్లా, ఖామన్ వంటకాలను సైతం వండి వడ్డించారు. మన రాష్ట్రానికి చెందిన చార్మినార్, రామప్ప దేవాలయాల నమూనాలతో పాటు, బోనాలు, బతుకమ్మ, ప్రసిద్ధ ఆహారం - సరకొర్ర బియ్యం, దోశ, హైదరాబాద్ బిర్యానిని రుచి చూపించారు. ఆంధ్రప్రదేశ్ - తిరుమల తిరుపతి, విశాఖ బీచ్, కూచిపూడి నృత్యం, గుత్తివంకాయ కూర, తమిళనాడుకు చెందిన బృహదీశ్వరాలయం నమూనాతో పాటు, భరతనాట్యం, ఇడ్లీ-సాంబార్ వంటకాలను ప్రదర్శించారు. కర్ణాటకలోని హంపి, మైసూర్ ప్యాలెస్ నమూనాలు, యక్షగానం ప్రదర్శన, బెంగళూరు బిర్యాని లాంటి వంటకాలను చేపట్టారు. రాజస్థాన్‌కు చెందిన నిర్మాణాలైన జైపూర్ హవా మహల్, థార్ ఎడారి, ప్రసిద్ధి చెందిన ఘూమర్ నృత్యం, దాల్ బాటీ చూర్మా వంటకాలను తయారు చేశారు. ఉత్తర ప్రదేశ్‌కి చెందిన తాజ్ మహల్, కాశీ విశ్వనాథ్ మందిరం, కతక్ నృత్యం, అవధీ బిర్యానీ, పశ్చిమ బెంగాల్ - సుందర్ బన్స్??, హౌరా బ్రిడ్జ్?, రసగుల్లా, ఒడిసి నృత్యం, మహారాష్ట్రకు చెందిన గేట్ వే ఆఫ్ ఇండియా, లవణీ నృత్యం, వడాపావ్ వంటకం, పంజాబ్‌కు చెందిన గోల్డెన్ టెంపుల్, భాంగ్రా డాన్స్??, మక్కీ రోటీ, సర్సనీరలాంటి వంటకాలను తయారు చేసి ఆతులకు వడ్డించారు. సాంస్కృతిక అంశాలతో పాటు, సాంకేతిక అంశాల ఘనతను సైతం ప్రదర్శించారు. గణిత శాస్త్రవేత్తల ప్రతిభ, ఆవిష్కరణలు, భౌతిక, రసాయన, జీవ, వృక్ష శాస్త్రాల్లోని ముఖ్యమైన ఫార్ములాలను పిల్లలు ప్రదర్శించారు.మానవ దేహంలోని బ్లడ్ గ్రూప్‌లను వివరించడంతో పాటు, అక్కడికి వచ్చిన ఆతుల వద్ద నుండి బ్లడ్ సాంపిల్స్?? సేకరించి, రక్తనమూనాలను తెలియజేయడం అందరిని ఆశ్చర్యంతో పాటు, ఆనందానికి గురి చేసింది. వీటితో పాటు ఇస్రో, ఆటమిక్ సెంటర్ నమూనాలను సైతం చిన్నారులు రూపొందించారు.సామాజిక జీవనంలో కీలక పాత్ర పోషించే పోలీసు, డాక్టర్, ఉపాధ్యాయుడు, సైనికుడు, న్యాయమూర్తి, ఇంజనీర్, ఆర్మీ స్పేస్ సెంటర్, రైతు, టైలర్, బ్యూటీషియన్ లాంటి వృత్తులను సైతం పిల్లలు సచిత్రంగా, సవివరంగా సాంకేతిక వస్తు సామాగ్రితో సహా ప్రదర్శింజేసి ఔరా అనిపించుకున్నారు. ఈ కార్యక్రమానికి హజరైన జిల్లా విద్యాధికారి కె. రాము మాట్లాడుతూ, స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను గుర్తించి ఇలాంటి ప్రదర్శనలు ఇవ్వడం వల్ల పిల్లల్లో స్ఫూర్తిని నింపవచ్చునన్నారు. చిన్నవయసులోనే పిల్లలకు సాంస్కృతిక, నాగరికత అంశాలతో పాటు, సామాజిక అంశాలపై ఒక స్పహ రావడం గొప్పవిషయమన్నారు.తెలంగాణ లోని వంటకాలు అభిరుచులను తెలియజేస్తూ 700 మంది చిన్నారులు ప్రదర్శించిన ఇవ్వడం చాలా అరుదైన అంశమన్నారు. చిన్నారులు కాలిగ్రఫీ హ్యాండ్ రైటింగ్ , ఆర్ట్? అండ్ క్రాఫ్ట్?ను వంటబట్టించుకొని, అందమైన జీవితానికి మార్గాలు వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బోయినిపెల్లి శ్రీధర్ రావు, డైరెక్టర్లు మంజుల రమాదేవి, హరిచరణ్ రావు, రజిత రావు, సుమన్ రావు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ప్రజాజ్యోతి (ఎల్లారెడ్డిపేట) ఏప్రిల్ 03. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేశారు. పోలీసులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామశివారులో గురువారం నాడు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏఎస్ఐ నారాయణ ఉదయం ఎనిమిది గంటల సమయంలో పెట్రోలింగ్ చేస్తూ తిమ్మాపూర్ గ్రామ శివారు వద్దకు చేరుకునేసరికి అక్కడ పోలీస్ వాహనానికి ఎదురుగా ఒక ఇసుక లోడ్ గల ట్రాక్టర్ దాని డ్రైవర్ మరియు యజమాని కట్ల తిరుపతి(33) అనే వ్యక్తి వద్ద ఇసుక తరలించడానికి అనుమతి పత్రములు చూపమని అడగగా అతను ఎలాంటి అనుమతి పత్రాలు చూపించకపోవడంతో వెంటనే ఏఎస్ఐ పంచనామా నిర్వహించి ఆ ట్రాక్టర్ డ్రైవర్ ను ఇసుక ట్రాక్టర్ తో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్.రమాకాంత్ కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలతో వేములవాడ

# ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆదిశ్రీనివాస్



ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ గారితో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు పొన్నం ప్రభాకర్ కొండ సురేఖ గార్లతో మరియు బీసీ ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ గారు మర్యాదపూర్వక భేటీ అవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్రంలో కులగనన్న చేసి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# పేదవాడి కడుపు నింపడానికై సన్నబియ్యం పథకం.

**జమ్మికుంట, ఏప్రిల్03( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్నబియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారని, ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు. పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు.మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేయడం శుభసూచకమని,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. బీజేపీ ఎంపీ లు ప్రభుత్వం పైన, సన్న బియ్యం పంపిణీ గురించి తప్పుడు



మాటలు మానుకుని దమ్ముంటే బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఒరుగంటి రవీందర్ రావు, గుడిపాటి సత్యనారాయణ రెడ్డి, ఉమ్మడి సందీప్,కావటి తిరుపతి, జంగం నాగరాజు, బోలవేనా సంపత్, బోలవేనా సారయ్య, పర్లపల్లి అభిలాష్ పాల్గొన్నారు.

# కెసిఆర్ ను కలిసిన రవిశంకర్



**చొప్పదండి ,ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. ఈనెల 27న వరంగల్లో జరగనున్న పార్టీ రజతోత్సవ సభ గురించి చర్చించినట్లు రవి శంకర్ తెలిపారు.

# గంజాయి మరియు మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు

**జగిత్యాల అర్బన్,ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం చిలువకోడూరు ఉన్నత పాఠశాలలో గురువారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజనల్ నర్కోటి కంట్రోల్ సెల్ డిఎస్పి శ్రీ ఉపేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ మత్తు పదార్థాల నియంత్రణ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కె .రాము హాజరైనారు. గంజాయి మరియు మత్తుపదార్థాల నియంత్రణపై విద్యార్థులను జాగరుకతతో ఉండేందుకు తయారు చేసిన మరియు రాష్ట్రస్థాయిలో ఎంపిక కాబడినటువంటి కరపత్రాన్ని పరిశీలించి విద్యార్థిని ఎస్. సమన్వి ని శాలువాతో సన్మానించి పూలగుచ్ఛం అందించి ప్రోత్సాహపరిచారు .తోటి విద్యార్థుల్లో చైతన్యం నింపేలా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కరపత్రం చాలా ప్రశంసనీయంగా ఉందని, ఇతరులకు ఇది మార్గదర్శకంగా ఉండేలా ఉందని విద్యార్థుల ముందు సమన్వి ప్రతిభను కొనియాడారు. అనంతరం ఆర్ఎన్సిసి కరీంనగర్ డిఎస్పి ఆంటీ నార్కోటి బ్యూరో శ్రీ ఎస్ .ఉపేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గంజాయి మరియు మత్తుపదార్థాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యంగా ఉంటూ వాటికి దూరంగా ఉండాలని ,అటువంటి చర్యలు ఇతరులు చేపట్టినా తగు సమాచారం మాకు అందించాలని, పాఠశాలల్లో డ్రగ్స్ అమ్మినా కొన్నా చట్టరీత్యా చర్యలు తీసుకోన బడునని పాఠశాలల్లో ప్రహరీ క్లబ్బుల ఏర్పాటు మంచి నిర్ణయం అని ఇటువంటి చర్యలను అరికట్టాలని టోల్ ఫ్రీ నెంబర్ "1908" కి కాల్ చేయాలని మీయొక్క చిరునామాను అత్యంత







రహస్యమైనదిగా భద్రపరుస్తామని తెలిపినారు. అనంతం విద్యార్థిని ఎస్. సమన్వికి వెయ్యి రూపాయిలు నగదు పారితోషకంను మరియు మెడల్ తో ప్రోత్సాహక బహుమతిగా అందజేసినారు.గొల్లపల్లి మండలం పోలీస్ శాఖ సిబ్బంది విద్యార్థి సమన్వికి రూ పాయలు1500 నగదు పారిపతోషకాన్ని ఇచ్చి శాలువాతో సన్మానించినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజేష్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్. ప్రశాంతి , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం

**మల్లాపూర్ ఏప్రిల్03,ప్రజాజ్యోతి::** మల్లాపూర్ మండలంలోని ఓబులపూర్ గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. మురికి కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి కాలనీలు కంపుకొడుతున్నాయి. మండల అధికారుల పారిశుధ్యంపై పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల వాల్గొండ గ్రామంలో ఇంటి యజమాని డ్రెయినేజీ తీసిన ప్రక్రియ అధికారుల పనితీరును యెద్దేవా చేసినట్లైంది. ఇదే తరహాలో గత కొంత కాలంగా ఓబులాపూర్ లో అటు వైపు పారిశుధ్య పనులే చెపట్టడం లేదని పారిశుధ్య పని తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ తీయకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి





మురికి నీరు నిల్వ వుంటోదని స్థానికులు రోగాలబారిన పడకముందే చర్యలు తీసుకోవాలని కొరుతున్నారు.

# ఇల్లందకుంట మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**జమ్మికుంట,ఏప్రిల్03( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం కనగర్తి,లక్ష్మాజిపల్లి, మల్యాల,వాగొడ్డు రామన్నపల్లి గ్రామాలలో నిర్వహించారు.. జై బాపు,జై భీమ్,జై సంవిదాన్%ొ% ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండలంలో ఉదయం కనగర్తి గ్రామం నుంచి లక్ష్మాజీపల్లి గ్రామం వరకు సాయంత్రం మల్యాల నుంచి వాగొడ్డు రామన్నపల్లి వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు... మొదట అంబేద్కర్, గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని గ్రామస్తులందరితో ప్రతిజ్ఞ చేయడం జరిగింది.. నాయకులు మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే



ప్రధాన ఉద్దేశంతో రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు మిట్ట మోహన్ రావు, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, అన్నారపు సాయి, ఆరే రమేష్ రెడ్డి, కనుమల్ల సంపత్,కారింగుల రాజేందర్, మట్ట రాజు, రామంచ రాజు, శ్రీను, రాజేందర్ మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి,ఓదెలు, వీరారెడ్డి, రాజు, వెంకటేష్, మల్లారెడ్డి, రజిత, మానస, సదయ్య, రవి, శ్రీకాంత్, సాయి, మహేష్, రాకేష్,సదానందం, స్వామి, శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పెంచడం హర్షనీయం

**సామన్యులకు ఊరట కల్పించిన ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజయరమణారావు కు ధన్యవాదాలు**

**రియల్ ఎస్టేట్ ఎజెంట్ ల సంఘం జిలా అధ్యక్షుడు ఎరుకల రమేష్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి),** ఏప్రిల్ 3: కాంగ్రెస్ ప్రభుత్వం అంటె పేదల పక్షపాతి అని మరో సారి రుజువు అయిందని పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ ఎజెంట్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ సర్వర్ ఇబ్బందుల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎల్ ఆర్ ఎస్ గడువు పెంచాలని తాము చేసిన విజ్ఞప్తి కి స్పందించి మరో నెల రోజుల పాటు గడువు ను పెంచడం



హర్షనీయమని ఇందుకు గానూ ప్రభుత్వానికి స్తానిక ఎమ్మెల్యే విజయ రమణారావు కు తమ సంఘం మరియు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.రియల్ ఎస్టేట్ రంగానికి సంబందించి ఎజెంట్ల పాత్ర కీలకంగా పనిచేస్తుందని కోనుగోలుదారు, అమ్మకము దారులకు సంబందించిన విషయంలో ఎజెంట్ ల వ్యవస్థ కీలకమని అయితే కొందరు ఎజెంట్ల వ్యవస్థ పై తప్పుడు కథనాలు రాసి ఎజెంట్ల వ్యవస్థ ను అవమాన పరచడం జరుగుతుందని ప్రజలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మధ్య మంచి చెడు వివరించి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కీలక భుమిక పోషిస్తున్న ఎజెంట్ల వ్యవస్థ పై బురదచల్లడం ఇప్పటి కైనా మానుకోవాలని ఆయన హెచ్చరించారు .

# త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మాతా శిశు ఆసుపత్రికి చేరుకున్న 35 లక్షల విలువ గల పరికరాలు**

**మాతా శిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి) : ఏప్రిల్- 03:** త్వరలోనే పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మాత శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు వచ్చిన పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద వార్మర్స్ ,డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్ ,సక్షన్ అపారేటస్బబ్ల్ సి పాప్ ,వెంటిలేటర్ఇన్ఫ్యుశాన్ పంప్ ,సిరంజ్ పంప్ పోర్టబుల్ %శ% రే వంటి పరికరాలను అందించారని కలెక్టర్ తెలిపారు.నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు అవసరమైన 35 లక్షల విలువ చేసే వివిధ వైద్య పరికరాలు మాత శిశు ఆసుపత్రికి చేరుకున్నాయని, వీటిని త్వరగా అమర్చి నవ జాత శిశు కేంద్రం ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలో శానిటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్, ఏఐవర్క్ షాప్‌లో పాల్గొన్న గాయత్రి విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ 3: గత 5 రోజులుగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో నిర్వహిస్తున్న రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి బాట్ లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు గురువారం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ చేతుల మీదుగా బాట్ లైవ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన వర్క్ షాప్ కి అద్భుతంగా స్పందించి వర్క్ షాప్ ని విజయవంతం చేసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ, ఏ ఐ సాఫ్ట్ వేర్ పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో యువకుడి మృతి

### నిమ్మపల్లిలో విషాదం

కోనరావుపేట, ఏప్రిల్ 03,(ప్రజాజ్యోతి): పండగను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని గల్ఫ్ నుండి వచ్చిన ఓ యువకుడు గుండెపోటుతో హఠాన్మరణం చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ...రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని మహమ్మద్ షాదుల్లా (35)అనే యువకుడు గత వారం రోజుల క్రితమే బెహరాన్ దేశం నుండి ఇంటికి తిరిగి వచ్చాడు. రంజాన్ పండుగను జరుపుకున్న రెండు రోజుల్లోనే బుధవారం రాత్రి షాదుల్లాకు గుండెపోటు రావడంతో ఇంటిలోనే అక్కడికక్కడే కుప్పకూలాడు.గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు షాదుల్లా అప్పటికే మృతి చెందాడని తెలపడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.మృతుని సోదరుడు గత పది నెలల క్రితమే మరణించాడు.అంతలోనే తమ్ముని మరణంతో ఆ కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా మృతునికి భార్య షాహ్నాజ్, తల్లి అజీదా లు ఉన్నారు.రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్ పాషా,భాషెట్టి నాగరాజు, గ్రామస్తులు కోరుతున్నారు.



## సీతారాముల కళ్యాణమహొత్సవానికి ఏర్పాట్లు



చొప్పదండి, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి): ఆదివారం సీతారాముల కళ్యాణ మహొత్సవానికి వ్యవసాయ మార్కెట్ భక్తాంజనేయ దేవాలయం ముస్తాబు అవుతోంది.కళ్యాణం ఉదయం 11.52 ని.లకు జరుగుతుందని,పెళ్లికి ముందు ఎదుర్కోల్లు, పట్టు వస్త్రాలు,తలంబ్రాలు, పుస్తే మట్టేలు, మహా అన్న ప్రసాదం దాతల సహకారంతో ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటి, వివేకానంద యూత్ క్లబ్ తెలిపాయి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామచంద్ర స్వాముల కృప కు పాత్రులు కాగలరని కోరారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 19 తర్వాత నిరవధిక సమ్మె

### - సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి) ,ఏప్రిల్ 3:- తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాజా ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా డీపీఓ కార్యాలయంలో డివిల్పీఓ వేణుగోపాల్ గారికి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతీ నే నమ్ముకుని సేవలు చేస్తున్నా కనీస వేతనాలు గాని, ఉద్యోగ భద్రత గాని లేనటువంటి పరిస్థితి దాపురించిందని, ప్రతి నెల వేతనాలు రాని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి స్వయంగా జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామన్నా హామీ నేటికి నెరవేరలేదని, గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తానని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని, ఉద్యోగ భద్రత కల్పిస్తానని, 34 రోజుల సమ్మెసందర్భంగా అనేక హామీలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలని అమలు చేస్తుందని గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లిస్తూ చెక్కులు జారీ జేయుంచినప్పటికీ ఎస్టీవో లలో నిధులు లేక నిలిచిపోయాయే తప్ప వేతనాలు వచ్చిన పరిస్థితి లేదని, గత ఆరు నెలలుగా ఆగిపోయిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ద్వారా నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల రాష్ట్రంలో 200 పైన కార్మికులు చనిపోయారని, ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆ కుటుంబాలు వీధిన పడ్డాయని, పంచాయతీలలో దాదాపు 90 శాతం దళితులని వివక్షతతో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని 51 జీవో సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పర్మినెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక సమ్మెలు, పోరాటాలు, ధర్నాలు చేస్తున్నా నిప్పుల మీద నీళు చల్లిన విధంగా వేతనాలు చెల్లిస్తున్నారని, ఇచ్చే వేతనాలు కూడా 9,500 అందరికీ అందడం లేదని, ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ముఖ్యమంత్రి ఏ స్వయంగా మా యూనియన్ తో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలో అనేక మార్పులు తీసుకొస్తానన్న ప్రభుత్వం మా గ్రామ పంచాయతీ కార్మికులలో మార్పు రావాలంటే మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయడానికి మా యూనియన్ తో పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులతో చర్చలు జరిపించి,నూ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఈనెల 19 తర్వాత ఏరోజు నుండై న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళుతున్నామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమ్మెలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా లోని నాయకత్వం అంత రాబోయే కాలంలో నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు లితిట్ల శ్రీనివాస్ అంబాల లక్ష్మణ్ మండల అధ్యక్షులు మామిడిపల్లి తిరుపతి, మండల కార్యదర్శి జంగాపల్లి నరేష్, మద్దెల రాజ్ కుమార్,శ్రీను పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యల

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-గర్భిణీ స్త్రీల వివరాలను పకడ్బందీగా ట్రాకింగ్ చేయాలి

-ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి

-అంతర్గాం లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి) , ఏప్రిల్- 03: మండలంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అంతర్గం మండల రెవెన్యూ అధికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆఫ్ లైన్ దరఖాస్తులను స్వీకరించాలని, వాటిని ఆన్ లైన్ లో పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ సంఖ్య పెంచాలని, కార్మికులకు ఉపాధి హామీ కూలీ వేతనాలు ఎటువంటి ఆలస్యం లేకుండా జమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పై అధిక దృష్టి సాధించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీల వివరాలు ట్రాకింగ్ పకడ్బందీగా జరగాలని అన్నారు. 102 వాహనాలు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం గర్భిణీ స్త్రీలను చెకింగ్ కు తీసుకొని రావాలని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఔట్ పేషెంట్ సేవలు మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు.ఆసుపత్రిలో మెడిసిన్ రీజిస్టర్ పక్కాగా మెయింటేన్ చేయాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఎన్.సి.డి నిర్ధారణ సర్వే సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు ఉండే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. తెలుగు ఆంగ్లం, చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని, చిన్న చిన్న గణిత లెక్కలు చేయాలని, ఆ దిశగా నూతన రీతిలో విద్యార్థులకు బోధన జరగాలని అన్నారు.మండలి రెవెన్యూ అధికారి కార్యాలయంలో రికార్డుల నిర్వహణ కట్టుదిట్టం చేయాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడిఓ వేణు మాధవ్, వైద్యాధికారి డాక్టర్ ఉదయ కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం

**..... అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -03:**



దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, సంఘ అధ్యక్షులు మల్లేశం, జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 3:**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతిని ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ హాజరై అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్, సమత ఫౌండేషన్ సభ్యులు దుర్గం ప్రమీల, నాసా సునీత కుమ్మరి యువరాజ్ ముడిమడుగుల సురేష్ చీమల ఆనంద్ జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్ ఆత్రం హరీష్, గూడూరి లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి):**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను కరీంనగర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అమరుడు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్స్‌కి కౌన్సిలింగ్

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..**

**రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా.**

**ఏలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన తో ఉంటే రౌడీ షీట్ ఎత్తివేస్తాం**

**మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తాం పిడి యాక్ట్ అమలు చేస్తాం**

**పెద్దపల్లి డిసీపీ కరుణాకర్,**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్ 3:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలు మేరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. డిసీపీ రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు , ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసీపీ గ మాట్లాడుతూ... నేటి నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని, మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రభలంతోనైనా, ఎవరైనా ఫోన్లు లలో చెప్పడం వలన గాని నేరాలలో పాలుపంచుకోకూడదని తెలిపారు. ఈరోజు కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందని డిసిపి హెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనడం మెలగాలని అన్నారు. చెడు బుద్ధితో కొంతమంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకాలపాలు పాల్పడితే.... జైలు పాలు అవడం తప్పదని . హెచ్చరించారు.బిర్యాని ప్యాకెట్లు, మందు, కొంత డబ్బు లభిస్తుందేమో కానీ అది శాశ్వతమైనది కాదు. రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా ఉంటుందని ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పిలిపించవచ్చు, రాత్రి, పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది మిమ్మల్ని గమనిస్తూ ఉంటామని అన్నారు. మిమ్మల్ని ఎవరైనా ప్రలోభ పెట్టిన మీకేం కాకుండా మేము చూసుకుంటామని ధైర్యం చెప్పిన ఎలాంటి నేరాలు పాల్పడకూడదు. గతంలో నేరాలకు పాల్పడిన వారు.. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది కావున "నేరస్థులు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం" అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఏ నేరం చేసినా%ట% పోలీసులు గుర్తిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరం చేసే ముందు, మీరు రౌడీ షీటర్ అని మీ ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య కలిగించిన, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.హత్య నేరాలకు పాల్పడిన కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయాలని అధికారులు ఆదేశించారు కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొట్టారని, కొంతమంది మెప్పు కోసం, డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవలకు, నేరాలకు పాల్పడుతున్నారు, చట్టాన్ని చేతులకు తీసుకొంటున్నారు అది చట్టరీత్యా నేరం స్నేహితులు, ఇతరుల కోసం చట్ట వ్యతిరేకమైన కార్యాకలపాలకు పాల్పడి కేసులు నమోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు. ఏదైనా సమస్య ఉన్న, అపాయం ఉన్న, ఎవరైనా దాడులకు పాల్పడిన, ఇబ్బంది కి గురి చేసిన పోలీస్ వారిని సంప్రదించాలని, డయాల్ 100 కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగింది దానికి అనుగుణంగా గంజాయి నిర్మూలనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని కొంతమంది రౌడీషీటర్లు నేర ప్రవృత్తి కలిగిన నేరస్తులు గంజాయి సరఫరా చేసే విషయంలో అమ్మే విషయంలో పాల్గొంటున్నారని సమాచారం ఉంది అలాగే గాంజాని కొంతమందికి అలవాటు చేయించి వారి ద్వారా నేరాలు చేపిస్తున్నారని సమాచారం ఉంది నేర ప్రవృత్తి కలిగిన రౌడీ షీటర్ లైన ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలు పాల్పడినట్లు అయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించినారు పిడి యాక్ట్ అమలు చేస్తమన్నారు. ఈరోజు నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలతో పాటు పిడి యాక్ట్ అమలు చేస్తామని తెలిపారు. కొంతమంది ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించే సమయంలో రాళ్లు, చెప్పులు విసరడం, కర్రలతో కొట్టడం చేస్తున్నారు. ప్రతిదీ రికార్డు చేయడం జరుగుతుంది దాని ప్రకారం చేసిన చర్యకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది చట్టం నుండి తప్పించుకోవడం ఉండదు. రౌడీ షీటర్ ఉన్న వ్యక్తులు చేసే పనుల వల్ల సమాజంలో వారి కుటుంబ సభ్యులు అయినా భార్య పిల్లలు తల్లిదండ్రులు అన్నతమ్ములు అక్క చెల్లెలు ఇతర బంధువులు ఇబ్బంది పడే సందర్భాలు చాలా ఉన్నాయి కాబట్టి రౌడీషీట్ ఉన్న ప్రతి వ్యక్తి తన ప్రవర్తన మార్చుకొని సమాజంలో సక్రమాణం మార్గంలో నడవాలని సూచించనైనది. రౌడీ షీటర్ యొక్క పిల్లలు చదువుకున్న సందర్భంలో కానీ చదువుకొని ఉన్నత స్థానంలో ఇతర దేశాల్లో ఉన్నప్పుడు వారి పైన రౌడీషీట్ ఉన్నట్టయితే కనీసం వారి పిల్లలను కూడా చూడ్డానికి వెళ్లే అవకాశం ఉండదు . ఇది రౌడీషీటర్ ఉన్న ప్రతి వ్యక్తి గమనించాలని సూచించనైనది.నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని డిసీపీ గారు అన్నారు.ఈ సందర్భంగా చాలా కాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తు లను గుర్తించి వారి యొక్క రౌడీషీట్లను తీసేసే ప్రయత్నం చేస్తామని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రవీందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ శూద్ర ఆత్మాభిమానానికి నిదర్శనం

**బ్రాహ్మణ దురాహంకారాన్ని ధిక్కరించిన బహుజన చక్రవర్తి శివాజీ**

**చత్రపతి శివాజీ పౌరుషాన్ని, సాహూ మహారాజ్ సమతా స్ఫూర్తిని మనమంతా అందిపుచ్చుకోవాలి**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ( ప్రజాజ్యోతి) , ఏప్రిల్ 3 :** చత్రపతి శివాజీ మహారాజ్ శూద్ర ఆత్మాభిమానానికి నిదర్శనమని సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల – నగేష్ లు అన్నారు. గురువారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 345 వ వర్ధంతి కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం ప్రమీల – నగేష్ లు హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహారాష్ట్ర లో వెనుకబడిన జాతిలో శివాజీ 1630 ఫిబ్రవరి 19 న జన్మించారన్నారు. శివాజీ తల్లి జిజియా బాయి పర్యవేక్షణలో గొప్ప వీరునిగా ఎదిగి పీష్వా చిత్ పవన్ బ్రాహ్మణులను ఎదిరించి బీజాపూర్ సుల్తాన్ ని ఓడించారన్నారు, రాయ్ ఘడ్ ను రాజధాని గా చేసుకుని శివాజీ స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని కొల్పారని తెలిపారు.బాబాసాహెబ్ అంబేద్కర్ లోతైన వాస్తవిక చారిత్రక పరిశోధన ,అధ్యయనం వలన మహాత్మా జోతిరావు పూలే, శివాజీల అసలైన చరిత్ర మనకు లభించిందన్నారు. బ్రాహ్మణ అహమాతలు ,అమానవీయ అధర్మానికి వ్యతిరేకంగా మహాత్మా జోతిరావు పూలే చేసిన పోరాటం, అతని చరిత్రను మరుగున పరిచేసినప్పటికీ బాబాసాహెబ్ అంబేద్కర్ వెలికితీసి పూలేను తన గురువుగా ప్రకటించుకుని పూలే నడిపిన పోరాటాన్ని కొనసాగించాలని తెలిపారు.ఛత్రపతి శివాజీ పీష్వా బ్రాహ్మణుల యొక్క దుర్మార్గాన్ని ఎదిరించిన గొప్ప శూద్ర చక్రవర్తివని. అలాంటి గొప్ప వీరుని చరిత్రను ఆయన సమాధిని వెలుగులోకి తీసుకుని వచ్చిన మహాత్మా జోతిరావు పూలే 1869 లో పవాడా ఛందస్సు లో శివాజీ చరిత్ర ను కావ్యంగా రచించారని తెలిపారు.ప్రతి సంవత్సరం మహారాష్ట్ర లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఘనంగా జరుపుతారని అన్నారు.1927 సంవత్సరం నాటికి శివాజీ పుట్టి 300 సంవత్సరాలు అయిన సందర్భంగా త్రిశత జయంతి ఉత్సవాలు జరిగాయన్నారు. మహారాష్ట్ర లోని కొలబా జిల్లాలోని బడ్లాపూర్ అనే చిన్న పట్టణంలో శివాజీ జయంతి వేడుకల్లో డా.అంబేద్కర్ పాల్గొని ప్రసంగించినట్లు గుర్తు చేశారు.ఈ సందర్భంగా బాబాసాహెబ్ శివాజీ స్వతంత్ర సామ్రాజ్యాన్ని ఎలా ఏర్పాటు చేసినదీ, ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి వివరించారని తెలిపారు. .పీష్వా బ్రాహ్మణుల కులతత్వంతోశివాజీ మహారాజ్ 1680 ఏప్రిల్ 3 న హత్యగావించబడి మహారాష్ట్ర సామ్రాజ్యం బలైపోయినదని అంబేద్కర్ చెప్పారని తెలిపారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ మహారాష్ట్ర లో పాలకుడు అవడానికి నాడు మనుస్మృతి ఒప్పుకోలేదనీ.శివాజీ శూద్రుడైన కారణంగా అతణ్ణి అవమానించారని, .హిందూ మతంలో అసమానతలు . కులవివక్ష , అంటరానితనం, సమానత్వపు విలువలు లేవు అన్నది అందరికీ విదితమే తెలిపారు. నేడు హిందూ మతం పేరుతో కొంతమంది కుట్రలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ ,బిసీలలో ద్వేషాన్ని, అవాస్తవాలను నూరిపోస్తున్నారు. ఛత్రపతి శివాజీ మహారాజును బ్రాహ్మణులే హత్య చేశారని తెలుసుకొన్న శంభాజీ మహరాజ్ , హత్యచేసిన హంతక బ్రాహ్మణులను ఏనుగు కాళ్ల కింద తొక్కించి ప్రతీకారం తెచ్చుకున్న విషయాన్ని. ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. అందుకే ఎస్సీ ఎస్టీ బీసీలు అంతా అసలైన చరిత్ర ను తెలుసుకోవాలన్నారు.శివాజీ హిందూరాజ్య స్థాపన కోసం పోరాటం చేయలేదనీ ఆయన సమానత్వపు విలువలు కోసం పనిచేసిన వ్యక్తి అని, ఆయన మతం కోసం ప్రాకులాడలేదనీ .ఆయన జనం కోసం, జనం సంక్షేమం కోసం తపించిన శూద్ర రాజు అని .అన్ని మతాల పట్ల గౌరవంతో సహనంతో మానవతా విలువలు పాటించిన గొప్ప రాజు శివాజీ అని మరువరాదని తెలిపారు. నాటి నుండి నేటి వరకు సమసమాజ నిర్మాణం కోసం త్యాగం చేసిన మహనీయులందరినీ పూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు కుమ్మరి యువరాజ్, చీమల ఆనంద్ , జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్ ,గూడూరు లవన్ కుమార్, నాసా సునీత , తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సంక్షేమంలో పురోగతి సాధించిన కరీంనగర్ జిల్లా

**-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**





**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి):** సమీక్ష సమావేశంలో అధికారులు సమర్పించిన నివేదికలు పరిశీలించానని, ఎస్సీ ఎస్టీలకు అందాల్సిన సంక్షేమంలో కరీంనగర్ జిల్లా పురోగతి సాధించిందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సమస్యలపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉద్యోగాల భర్తీలో, ఉద్యోగుల పదోన్నతుల్లో రోస్టర్ రిజర్వేషన్ పాటించాలని అన్నారు. అధికారులు ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పాలని సూచించారు. ప్రతి గ్రామంలో, ప్రతినెలా సివిల్ రైట్స్ డే నిర్వహించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ భూముల సమస్యలు భూమాత పోర్టల్ ద్వారా పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీలు ప్రభుత్వ భూముల్లో కట్టుకున్న ఇండ్లను రెగ్యులరైజ్ చేసే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# రేషన్ షాప్స్ లో పీఎం మోదీ ఫోటో పెట్టాలి

**జమ్మికుంట, ఏప్రిల్03( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో రేషన్ షాప్స్ సందర్శించిన మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో రేషన్ షాప్స్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద ఉచిత రేషన్ బియ్యం పంపిణీ పథకం కింద కరోనా సమయం నుండి దేశ ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం ప్రజలకి అందిస్తుంటే కనీసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటాన్ని రేషన్ షాప్ లలో ఉంచకపోవడం బాధాకరం, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందిస్తున్న ఉచిత బియ్యం పథకాన్ని చేరువ చేస్తున్న నరేంద్రమోదీ ఫోటో పెట్టాలని అన్నారు..ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి , ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,అబ్బిడి తిరుపతిరెడ్డి వట్టపల్లి సంజీవ్, రామంచ సంపత్ మట్ట నారాయణరెడ్డి, కొక్కుల దేవేందర్ బుర్ర మల్లయ్య, వట్టపల్లి శరత్ చంద్ర, బ్రహ్మానందం, కుమార్ తదితరులు పాల్గొన్నారు..




# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి):** నగరంలోని నలభై అయిదవ డివిజన్ సాయినగర్ లో సుడా నిధులు పది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు గ్రామాలలో అవసరమైన చోట సుడా నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తుందన్నారు.కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ పిట్టల వినోద శ్రీనివాస్,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అడవిపందుల దాడిలో పంట ద్వంసం




**కోనరావుపేట: ఏప్రిల్,3(ప్రజజ్యోతి):** మండలంలోని ధర్మారంలో అడవిపందుల దాడిలో వరిపంటద్వంసం అయింది. ధర్మారం గ్రామానికి చెందిన మల్యాల సుమన్రెండెకరాలలో వరిపంట సాగు చేస్తున్నాడు. మరికొద్ది రోజుల్లో కోసేందుకుసిద్దమవుతున్న తరుణంలో అడవిపందులు పంటపై పడి ద్వంసం చేశాయి.పంట చేతికందే దశలో ధ్వంసం కావడంతో రైతు బోరున విలపిస్తున్నాడు..అడవిపందుల దాడిలో వరిపంట ద్వంసం అయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అభివృద్ధికి నోచుకోని అంజన్న దేవాలయం

- తెలంగాణలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం కొండగట్టు
- ప్రభుత్వాలు మారుతున్న కానీ మారని కొండగట్టు క్షేత్రం
- అభివృద్ధి శూన్యం పట్టించుకోని అధికారులు
- దేవుడు పేరు మీద దోపిడీ చేసుకునే వారే ఎక్కువ
- అంజన్న భక్తులకు సౌకర్యాలు కల్పించాలి.
- ఘాటు రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మించాలి
- భక్తులకు నీటి వసతి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి
- ఆలయ పరిసరాలు మెరుగుపరచాలి



**జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి)**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజన్న క్షేత్రం అభివృద్ధి నోచుకోకపోవడంతో పాటు, భక్తులకు, అసౌకర్యాలు, టెండర్లలో దోపిడీ, ఘాటు రోడ్డు సక్రమంగా లేక ప్రమాదాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఉన్నత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని భక్తులు విమర్శిస్తున్నారు జగిత్యాల జిల్లా కేంద్రం నుండి సుమారు 13 కిలోమీటర్ల దూరంలో కొలువై ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో కొండగట్టులో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి కొండగట్టు దేవస్థానం స్థలపురాణం 500 సంవత్సరాల చరిత్ర కలది.ప్రకృతి అందాల పంచభూతాల సాక్షిగా కొలువైన అంజన్న రామరాజ్యం స్థాపన ధర్మ రక్షణ కాలములో సీతమ్మను అపహరించిన సమయములో రామ రావణ యుద్ధ సంగ్రామంలో లక్ష్మణుడు మూర్ఛపోయిన సందర్భంలో హనుమంతుడు సంజీవిని తీసుకెళ్ళే క్రమములో ఒక భాగం ఇక్కడ పడింది అని చరిత్ర పుటల్లో ఉంది.అలాగే ఇంకొక ప్రాచుర్యం కలదు అది ఏంటిది అంటే కోడిమ్యాలకు చెందిన పశువుల కాపరి ఈ కొండల మధ్య ఆవులను మేతకు పంపగా ఒక ఆవు తప్పిపోయింది ఆ పశువుల కాపరి ఆవులు మేతకు వెళ్లినవి అని కాపరి ఒక చెట్టు కింద సేద తీరగా అతని స్వప్నంలో సాక్షాత్తు ఆంజనేయస్వామి కలలోకి వచ్చి నేను ఇక్కడే కొండల మధ్య చెట్టు కొమ్మల్లో కొలువై వున్నాను అని దేవుడి మాటలు ధ్వని లాగా వినిపించింది అని పశువుల కాపరి తెలియపరిచారు ఇది నిజమా కలయ అని అతను లేచి చూడగా ఆ పరిసర ప్రాంతాలను వెతుకుతుండగా ఆంజనేయస్వామి విగ్రహం దొరికింది. ఇది లభించిన తర్వాత తనంతట తానే తన ఆవు తిరిగి వచ్చింది ఇది దేవుడు నాకు నాకు సంకల్పించిందిగా భావించి ఊరిలోకి వెళ్లి తన స్నేహితులతో జరిగిన విషయాన్ని చెప్పగా వారు వచ్చి తిలకించగా సాక్షాత్తు ఆంజనేయ స్వామి విగ్రహ రూపము దర్శనమిచ్చింది. అప్పుడు స్నేహితులు అందరూ కలిసి ఆ అంజన్నకు పూజలు నిర్వహించి వచ్చిన తన స్నేహితులతో గుడి నిర్మాణం చేపట్టారు అలాగే కాల క్రమ క్రమేణ 300 సంవత్సరాల క్రితం పునర్నిర్మాణం చేయబడింది. ఈ కొండగట్టు అంజన్న రూపము అపురూపాలు ఆంజనేయ స్వామి రూపము నృసింహ అంజన్న ముఖ రూపం శంకు చక్ర గుండెల్లో శ్రీ సీతారామ చంద్ర రూపాలతో భక్తులకు దర్శనమిస్తూ కోరిన కోర్కెలు తీర్చుతూ సంతానం లేని వారికి 41 రోజులు నిష్టగా పూజిస్తే సంతానం కలుగును అని భక్తుల విశ్వాసం, అలాగే మానసిక వ్యాధులు ఏమైనా ఉంటే అంజన్నను వేడుకుంటే వేడుకుంటే తగ్గు ముఖం పడతాయని భక్తుల యొక్క అతి ప్రగాఢ విశ్వాసం. ఈ అంజన్నను కోరిన కోరికలు తీర్చుతూ కోట్ల భక్తుల కొంగు బంగారంగా కొలువైన ఉన్న కొండగట్టు అంజన్న ఆలయం మాత్రం నాటి నుండి నేటి వరకు అభివృద్ధి మౌలిక కనీస సౌకర్యాలు కల్పించడంలో మాత్రం నాటి నేటి ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది.

ఆ కొండపై వెలసిన కొండగట్టు అంజన్నని దర్శనం చేసుకోవాలంటే మెట్ల మార్గంలో వెళ్లే భక్తులకు మధ్యలో వసతులు కల్పించినట్లయితే భక్తులకు సౌకర్యంగా ఉంటుంది అని స్వాములు కోరుకుంటున్నారు .

**అసౌకర్యాలతో భక్తులు ఇబ్బందులు....**

ఎటు చూసినా అసౌకర్యాల మాటున కొండగట్టు అంజన్న ఆలయ పరిసర ప్రాంతాలు చెప్పుకుంటూ పోతే ఓవైపు ఘాటు రోడ్డు భద్రత విస్తరణ పనులు శూన్యం తరచూ ప్రమాదాలు జరుగుతున్నా కానీ అధికారులు ఏదో అప్పటి వరకే చర్యలు తీసుకుంటున్నారు అభివృద్ధి పరచడం లేదు. మొన్నటికి మొన్న ఒక ఆటో ప్రమాదానికి గురి అయింది కానీ ఇవేవీ అధికారులకు మాత్రం కనబడడం లేదు చర్యలు తీసుకోవడం లేదు అని భక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు.

ఇంకో విషయం గుట్టపై నీటి కొరత కండ్లకు కట్టినట్టు కనిపిస్తుంది, వచ్చే భక్తులకు స్నానానికి మురికి నీళ్లే దిక్కు అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు, కోనేటిలో నీరు మాత్రం ఉండదు ఉన్న కానీ మోకాలు మట్టుకే నీరు ఉంటుంది నిత్యం వేలాది మంది దర్శనం కోసం వచ్చి కోనేటి క్లోరినేషన్ చేయని నీటిలో స్నానాలు ఆచరిస్తూ ఉంటారు కానీ ఆ నీటిని శుద్ధి చేయకుండా మార్చకుండా అలాగే ఉంచుతున్నారు ఇలా చేయడం వల్ల భక్తులకు అసౌకర్యంగా ఉండి రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి, కోనేటిలో స్నానమాచరించి వచ్చిన మహిళా భక్తులకు బట్టలు మార్చుకునే గదులు లేక, అలాగే కాటేజీలలో సరైన వసతులు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నెలలో శ్రీరామ నవమి, చిన్న హనుమాన్ జయంతి ఉంది కాబట్టి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉంది దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధులు, ఆలయ ధర్మకర్తల మండలి ప్రత్యేక శ్రద్ధ కనబరిచి భక్తుల ఇక్కట్లు తీర్చాలని కోరుకుంటున్నారు. కొండగట్టు ఆలయంకు వచ్చే భక్తులను నిట్ట నిలువు దోపిడి చేస్తున్న టెండర్ దుకాణ దారులు, ధరల పట్టికను అమర్చకుండా ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న దుకాణదారులు నష్టపోతున్న భక్తులు,దర్శనార్థం వచ్చే భక్తుల నుండి టెంకాయ కొనుగోలు చేసే మొదటి నుండి గుండు తీసుకునే దగ్గర అలాగే వాహన పూజకు వచ్చే భక్తుల దగ్గర నుండి అధిక రూపాయలు వసూలు చేస్తున్నారు. చెప్పాలంటే టెంకాయ 20 రూపాయలు ఉంది కానీ టెండర్ పొందిన వ్యక్తులు ఒక టెంకాయను 50 రూపాయలకు,





గుండు తీసే దగ్గర గుండు టికెట్టు 50 రూపాయలు ఉండగా గుండు తీసిన వారు 100 రూపాయలు అదనంగా తీసుకోవడం జరుగుతుంది ఎందుకు అని ప్రశ్నిస్తే నిర్లక్ష్య ధోరణి తో కూడిన సమాధానం చెప్పడం జరుగుతుంది. ఇంకో ముఖ్యమైన దోపిడీ కొండగట్టు ఆంజనేయ స్వామి వారి వద్ద వాహన పూజలు చేసుకోవాలి అంటే బయపడుతున్నారు ఎందుకు అంటే వాహనాల పూజల రేట్లు అధికం అది సామాన్య మానవునికి అందుబాటులో లేని విధంగా రేట్లు వాహన పూజ చేపించుకోవాలి అంటే జంకుతున్నారు వీటిపై కూడా అధికారులు శ్రద్ధ వహించాలని అధికారులను భక్తులు వేడుకుంటున్నారు ఇంత జరుగుతున్న కానీ ఆలయ సిబ్బంది ఏ మాత్రం పట్టించుకున్న పాపానికి మాత్రం పోలేదు ఇలా చెప్పుకుంటపోతే సమస్యల నిలయం సామాన్యుల నుండి సెలబ్రిటీ ల వరకు కొండగట్టు క్యూ కడుతారు.సక్రమంగా అక్రమం లేకుండా పనిచేస్తే అభివృద్ధి ఎందుకు కాదు వరాలు హామీలు ప్రకటనలు కోటను కోట్లు కానీ కంటికి కానరాని అభివృద్ధి వున్న మాట అంటే ఉలిక్కి పడుతారు.ఆదాయం ఉంది రవాణా ఉంది ఇంకా రవాణా సౌకర్యం కల్పించాలి భక్తులు ఊహించనంత వస్తారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కొండగట్టు దేవస్థానం , అంజన్న దైవ దర్శనం చేసుకోవడానికి వచ్చిన భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు ఘాటు రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని టెండర్లలో అవినీతిని అరికట్టి దేవాలయానికి అధిక మొత్తంలో ఆదాయం వచ్చేలా చూడాలని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా కొండగట్టు అభివృద్ధితోపాటు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అంజన్న భక్తులు, ప్రజలు కోరుతున్నారు

## ఆలయ అభివృద్ధి జరగకపోతే నిరాహార దీక్ష చేపడతా

**మనోజ్ కుమార్, సామాజిక కార్యకర్త కోడిమ్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యా లను కల్పించాలని కోరుతూ సామాజిక కార్యకర్త బింగి మనోజ్ కుమార్ ఆలయ ఈవో శ్రీకాంతారావుకు వినతిపత్రం అందించారు, ప్రభుత్వాలు ఎన్ని మారిన కొండగట్టు అంజన్న భక్తుల కష్టాలు తీరడం లేదని ఆలయంలో సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు కలుగుతున్న ఒదున రాబోయే చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా కూడా భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని అలాగే 365 రోజులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా చూడాలని ఈ సందర్భంగా కోరారు, అంతేకాకుండా ఆలయానికి వచ్చే భక్తుల వద్ద వ్యాపారులు అధిక ధరలకు వస్తువులను విక్రయించి దండుకుంటున్నారని వాటిని నియంత్రించి జయంతి సందర్భంగా దీక్షల పరులకు, భక్తులకు శ్రీ స్వామివారి దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా ఈవోను కోరారు.

## కొండగట్టు అంజన్న స్వామిని కాపాడండి

**పులి శ్రీధర్ జగిత్యాల**



కొండగట్టు స్నానానికి మురికి నీళ్లే దిక్కు అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉందన్నట్టు, నిత్యం వేలాది మంది భక్తుల పూజలు అందుకుంటున్న కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేని ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించండి కొండగట్టుకు వచ్చే సాములు కానీ భక్తులు కానీ వారికి సరైన తాగునీటి సదుపాయం కూడా లేదు గత కొన్ని సంవత్సరాలుగా భక్తులకు కోనేటి స్నానం కరువయ్యింది, దయఉంచి కొత్త కొనేరులో నీరు నింపి ఇప్పటికప్పుడు మంచి నీరు నింపగలరు ఆలయం దిన దినాభివృద్ధి చెందుట వలన భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారు కావున అందరికి

# ఘనంగా దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు



**చొప్పదండి, ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి):** భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన విప్లవ వీరుడు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు చొప్పదండి పట్టణంలోని కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు జిట్ట కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో నడవాలని, ఆశయాలు నెరవేర్చాలని కోరారు. దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పుస్తకాల్లో లిఖించి భావితరాలకు తెలియజేసే అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే హైదరాబాదులోని ట్యాంక్ బాండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్నల రాజు, నీట్టు మునేష్, గుంటి రాజశేఖర్, గుంటి బీరయ్య, కాచు మల్లయ్య, బండారి అనిల్, జిట్ట నాగార్జున బండారి సతీష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్ట్



**చొప్పదండి, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి):** హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ ఏబీవీపీ నాయకులు చలో హెచ్ సి యు పిలుపునివ్వారు. దీంతో గురువారం వేకువ జామున చొప్పదండి మండలం ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులు చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతియుతంగా నిరసన చేసే హక్కు లేకుండా పోయిందని మండిపడ్డారు.

## పాఠశాలకు క్రికెట్ కిట్ వితరణ



**కోనరావుపేట, ఏప్రిల్:3 (ప్రజాజ్యోతి):**మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రికెట్ కిట్ వితరణ చేశారు. గ్రామానికి చెందిన పిల్లి రాంచంద్రం జగిత్యాల జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పాఠశాలకు రూ. 5వేల విలువ గల క్రికెట్ కిట్ను అందజేశారు. ఎస్ఐ కుమారుడైన పిల్లి నిఖిల్గౌడ్ చేతుల మీదుగా స్కూల్కు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు షాబుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు సుంకటి అజయ్కుమార్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పంటలు ఎండిపోయిన బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...

**- కెనాల్ పనులను వెంటనే ప్రారంభించి సాగునీరు అందించాలి...**

**- బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్..**



**చిగురుమామిడి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో సాగునీరు లేక చేతికి వచ్చిన వరి పంట ఎండిపోవడంతో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎండిన వరి పంటలను పరిశీలించి,బాధిత రైతు పెసరి సంపత్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ మాట్లాడుతూ చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు సుందరగిరి,గాగిరెడ్డిపల్లె, నవాబుపేట,లంబాడిపల్లె తదితర గ్రామాల్లో అప్పులు చేసి రైతులు వరి,మొక్కజొన్న పంటలు సాగు చేస్తే సాగునీరు అందక చేతి కచ్చే సమయంలో ఎండిపోయాయని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ ఎస్ 10సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రాజెక్టులను పూర్తి చేయలేక పోయిందని మండిపడ్డారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్లే నేడు రైతన్నల పంటలు ఎండుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15నెలలు కావస్తున్న ఇప్పటివరకు కెనాల్ పనులను ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి ఆయా గ్రామాల్లో కెనాల్ పనులను త్వరితగిన ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. మండలంలో ఎండిపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులచే సర్వే చేయించి వరి పంటకు 40వేలు,మొక్కజొన్న పంటకు 30వేలు నష్టపరిహారం ఇవ్వాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షులు జీల హరీష్ యాదవ్,మండల ప్రధాన తాళ్లపల్లి రవీందర్,కంది సంపత్,పెసరి పర్శరాములు,పెసరి రాజయ్య, ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ విద్యార్థుల తెగువ అభినందనీయం



**చొప్పదండి, ఏప్రిల్ 3(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పోరాడిన విద్యార్థుల తెగువను అభినందిస్తున్నట్లు బీఆర్ఎస్ యువజన నాయకులు మడ్డి మనోజ్ కుమార్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఆసువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుందని, అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారని చెప్పారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నదని,యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేసిన పోరాటం అని ప్రశంసించారు. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పదన్నారు. ఈమధ్య కొత్తతరం పిల్లల్లో, విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అనుకున్నామని, అయితే ఆ అభిప్రాయం తప్పని విద్యార్థులు నిరూపించారన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు చూపెట్టిన తెగువ, వారి పోరాటాన్ని అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఓగులాపూర్ లో వైభవంగా ప్రారంభమైన శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి వారి నాటక ప్రదర్శన..

**- శ్రీ రామాంజనేయ భజన భక్త మండలి ఆధ్వర్యంలో అద్భుత ప్రదర్శన...**

**- చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు...**





**చిగురుమామిడి ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన వైభవంగా ప్రారంభమైంది. శ్రీ రామాంజనేయ భజన భక్త మండల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నాటక ప్రదర్శనను గ్రామ తాజా మాజీసర్పంచ్ బోయిని శ్రీనివాస్,మాజీఉపసర్పంచ్ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ నాటకం అజరామరమని,నాటక రంగానికి పూర్వ వైభవంరావాలని,ప్రాచీనకళకునరుజ్జీవంపోయాలనిఆకాంక్షించారు. బ్రహ్మంగారి జననం, ఆయన వృత్తి, ఇతర కాలజ్ఞాన ఘట్టాన్ని,గోవిందమాంబతో బ్రహ్మంగారి వివాహం,సిద్ధప్ప శిష్యరికం,ఇతరకాలజ్ఞానపటిమకార్యక్రమాలనుఅద్భుతంగాప్రదర్శించారని చెప్పారు. ప్రాచీనకళలనుప్రోత్సహించాలని, కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ నాటక ప్రదర్శనను తిలకించేందుకు గ్రామ ప్రజలతో పాటు,చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి జీవిత చరిత్రను వీక్షించారు. నాటక ప్రదర్శనకు ప్రతిరోజు తమ గురువు గోకులకాండ రవితో శిక్షణ తీసుకుంటున్నట్లు చెప్పారు. కళాకారులు వేసిన వేషధారణలు, వారి ఆట,పాట,మాట అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నాటక ప్రదర్శనకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలుతెలియజేశారు. ఈకార్యక్రమంలోనాయకులు బూడిద సదాశివ,భక్తమండలి అధ్యక్షులు ఇల్లందులరాజయ్యచారి,ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి ముత్యంరెడ్డిలు,ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి ముత్యంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎంద్రా అంజయ్య,సహాయ కార్యదర్శి తాటిపల్లి అంజయ్య,కోశాధికారి శంకరి శ్రీనివాస్ గౌడ్,తదితరులు ఉన్నారు.